భారత ఖనిజ సంపద

దేశ ఆర్థికాభివృద్ధిలో ఖనిజ సంపద ప్రముఖ పాత్ర వహిస్తుంది. అనేక ఖనిజ నిక్షేపాలు ప్రకృతి సిద్ధంగా లభిస్తున్నాయి. బొగ్గు, ముడి ఇనుము, బైరేట్, బాక్సైట్, మైకా, మాంగనీస్, జిప్సం, క్రోమైట్, డోలమైట్, లైమ్‌స్టోన్ మొదలైనవి భారతదేశంలో అధిక సంఖ్యలో లభిస్తున్న ఖనిజ సంపద. ఇతర ఖనిజాలు రాగి, లెడ్, జింక్, టిన్, బంగారం, డైమండ్స్, ప్లాటినం, సల్ఫర్, పెట్రోలియం మొదలైనవి తక్కువగా లభిస్తున్నాయి.

బాక్సైట్:

ఈ ఖనిజ నిక్షేపాల్లో భారతదేశానిది ఐదో స్థానం. 2005 ఏప్రిల్ నాటికి 3290 మిలియన్ టన్నుల బాక్సైట్ నిక్షేపాలు మన దేశంలో ఉన్నట్లు అంచనా. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్,గుజరాత్, గోవా, కర్ణాటక, కేరళ, జమ్మూకాశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌ల్లో ఈ ఖనిజం లభిస్తోంది. ఒడిషా, ఆంధ్రప్రదేశ్‌లో బాక్సైట్ నిక్షేపాలు ఎక్కువగా ఉన్నాయి.

బైరేట్స్:

భారత్‌లో 74 మిలియన్ టన్నుల ముగ్గురాయి నిక్షేపాలు రిజర్వ్ కేటగిరీలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలో బైరేట్స్ నిక్షేపాలు అధికంగా ఉన్నాయి.

బొగ్గు, లిగ్నైట్:

భారత ఖనిజ సంపదలో అధిక ఉత్పత్తులు బొగ్గు నుంచే లభిస్తున్నాయి. బొగ్గు ఉత్పత్తిలో చైనా, అమెరికా తరువాత భారతదేశం మూడో స్థానంలో ఉంది. మన దేశంలో బొగ్గు అధికంగా ఉత్పత్తి అయ్యే ప్రాంతాలు.. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిషా, ఆంధ్రప్రదేశ్. బెంగాల్-జార్ఖండ్ ప్రాంతాల్లో 60-65 శాతం ఉత్పత్తులు లభిస్తున్నాయి. 2008 ఏప్రిల్ నాటికి 264.54 బిలియన్ టన్నుల బొగ్గు, 38.93 బిలియన్ టన్నుల లిగ్నైట్ నిక్షేపాలున్నట్లు అంచనా.

క్రోమైట్:

ఇది గోధుమ-నలుపు రంగున్న ఖనిజం. 2005 ఏప్రిల్ నాటికి 213 మిలియన్ టన్నుల నిల్వలున్నాయి. ఎంతో ఆర్థిక ప్రాముఖ్యమున్న ఈ ఖనిజం... ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిషా, తమిళనాడుల్లో లభిస్తోంది.

కాపర్:

మనదేశంలో 1.39 బిలియన్ టన్నుల కాపర్ నిల్వలున్నట్లు అంచనా. అధికంగా రాజస్థాన్‌లో, తర్వాత స్థానంలో మధ్యప్రదేశ్, జార్ఖండ్‌ల్లో, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యాన, తమిళనాడు, మధ్యప్రదేశ్‌ల్లో కాపర్ నిల్వలున్నాయి.

డైమండ్స్:

మధ్యప్రదేశ్‌లోని పన్నాబెల్ట్, కర్నూలు జిల్లా మునిమడుగు-బనగానపల్లె, అనంతపురం జిల్లా వజ్ర కరూర్‌ల్లో ఎక్కువగా డైమండ్స్ లభిస్తున్నాయి. యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ క్లాసిఫికేషన్ అంచనా ప్రకారం- మన దేశంలో 4582 వేల క్యారెట్ల నిల్వలున్నట్లు ప్రకటించారు.

డోలమైట్:

మెగ్నీషియం కలిగి ఉండే ఈ ఖనిజం మన దేశంలో 7533 మిలియన్ టన్నులు ఉంటుందని అంచనా. ఇది ఎక్కువగా ఒడిషా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్రల్లో లభిస్తోంది.

బంగారం:

2005 ఏప్రిల్ నాటికి 390.29 మిలియన్ టన్నుల బంగారం నిక్షేపాలు మనదేశంలో ఉన్నాయి. బీహార్, కర్ణాటక, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌ల్లో బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్నాయి.

ముడి ఇనుము:

హెమటైట్, మాగ్నటైట్, ఐరన్‌ఓర్ రకాలు భారతదేశంలో లభిస్తున్నాయి. 60 శాతం హెమటైట్ భారత్ తూర్పు భాగంలో, 87 శాతం మాగ్నటైట్ నిల్వలు దక్షిణ భాగంలో లభిస్తున్నాయి. జార్ఖండ్, ఒడిషా, ఛత్తీఘడ్, కర్ణాటక, గోవాల్లో ముడిఇనుము నిక్షేపాలు ఎక్కువగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్,తమిళనాడు, అసోం, నాగలాండ్, రాజస్థాన్, కేరళల్లో కూడా ముడి ఇనుము లభిస్తోంది.

జిప్సం:

కాల్షియం సల్ఫేట్ కలిగి ఉన్న ఈ ఖనిజం తెల్లగా ఉంటుంది. ప్లాస్టర్ ఆఫ్ పారీస్, సిమెంట్ ఉత్పత్తుల్లో దీన్ని ఉపయోగిస్తారు. మన దేశంలో 1237 మిలియన్ టన్నుల జిప్సం నిల్వలున్నట్లు అంచనా. రాజస్థాన్, జమ్మూకాశ్మీర్‌ల్లో జిప్సం ఎక్కువగా లభిస్తోంది. తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కూడా ఈ నిల్వలున్నాయి.

మాంగనీస్:

దీన్ని స్టీల్, ఇతర ఇనుప వస్తువుల తయారీలో ఉపయోగిస్తారు. మన దేశంలో 379 మిలియన్ టన్నుల మాంగనీస్ నిక్షేపాలున్నట్లు అంచనా. అధికంగా మాంగనీస్ లభిస్తున్న రాష్ట్రం కర్ణాటక. తర్వాత స్థానాలో ఒడిషా, మహారాష్ట్ర, గోవా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్‌ల్లో కూడా కొద్దిపాటి మాంగనీస్ నిల్వలున్నాయి.

మైకా:

దీనికి ఉష్ణాన్ని తట్టుకునే గుణముంది. విద్యుత్ రంగంలో ఇన్సులేటర్‌గా మైకా ఎక్కువగా ఉపయోగపడుతుంది. మన దేశంలో 60 శాతం షీట్ మైకా ఉత్పత్తి అవుతోంది. దేశంలో 68.570 టన్నుల మైకా నిల్వలున్నట్లు అంచనా. వీటిలో 51శాతం రాజస్థాన్‌లోనే ఉన్నాయి. తర్వాత స్థానాలో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ ఉన్నాయి.

క్రూడ్ ఆయిల్:

అసోం, గుజరాత్‌ల్లో క్రూడ్ ఆయిల్ ఎక్కువగా లభిస్తోంది. అసోంలోని దిగ్‌బాయ్, భద్రాపూర్, నాహర్ కాడియా, కాశింపూర్, పల్‌హారియా, రుద్రాపూర్, శివసాగర్, గుజరాత్‌లోని కంబత్తా, అంకలేశ్వర్, కలోల్ ప్రాంతాల్లో క్రూడ్ ఆయిల్

నిల్వలున్నాయి. 1950–51లో 0.3 మిలియన్ టన్నుల క్రూడ్ ఆయిల్ ఉత్పత్తులుండేవి. 2009–10 నాటికి 30.7 మిలియన్ టన్నులకు ఆయిల్ ఉత్పత్తులు పెరిగాయి.

లెడ్, జింక్:

ఇది రాజస్థాన్, గుజరాత్‌ల్లో 95 శాతం లభిస్తోంది. భారత దేశంలో 522.58 మిలియన్ టన్నుల లెడ్, జింక్ నిక్షేపాలున్నట్లు అంచనా.

ఫైర్ క్లే:

దీన్ని ఇటుకల తయారీలో ఉపయోగిస్తారు. మన దేశంలో 705 మిలియన్ టన్నుల నిక్షేపాలున్నాయి. ఇది గోండ్వానా కోల్ ప్రాంతం, జార్ఖండ్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిషాల్లో లభిస్తోంది.

లైమ్‌స్టోన్:

మన దేశంలో 175345 మిలియన్ టన్నుల నిక్షేపాలున్నాయి. మధ్యప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఈ ఖనిజ సంపద ఎక్కువగా లభిస్తోంది.

గ్రాఫైట్:

దీన్ని పెన్సిల్ తయారీలో ఉపయోగిస్తారు. దేశంలో 168.8 మిలియన్ టన్నుల నిక్షేపాలున్నాయి. ప్రధానంగా ఒడిషాలో ఎక్కువగా ఉత్పత్తి అవుతోంది.

ఫాస్ఫేట్:

మన దేశంలో 305 మిలియన్ టన్నుల ఫాస్ఫేట్ నిక్షేపాలున్నాయి. ఛత్రాపూర్, సాగర్(మధ్యప్రదేశ్) జిల్లాల్లో, ఉదయ్‌పూర్, జైసల్మీర్(రాజస్థాన్), తెహ్రీ(ఉత్తరాంచల్)ల్లో అధికంగా లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌ల్లో కూడా లభిస్తోంది.

ఇతర ఖనిజాలు:

తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్‌ల్లో గ్రానైట్ లభిస్తోంది. బెంటోనైట్, కోరండమ్, గార్నెట్ ఖనిజాలు కూడా మనదేశంలో లభిస్తున్నాయి.

భారత ఖనిజ విధానం 1993 ప్రకారం ఖనిజాలు వెలికితీయడానికి ప్రభుత్వం విదేశీ కంపెనీలను ఆహ్వానించింది. ఖనిజాల వినియోగంతో పాటు పర్యావరణ సంబంధ అంశాల్లో కూడా ప్రభుత్వం శ్రద్ధ వహించింది. నేషనల్ మినరల్ పాలసీ 2008, హోదా కమిటీ సూచనల్లో... ఖనిజ నిర్వహణలో బయోడైవర్సిటీ పట్ల జాగ్రత్త వహించడం, మైనింగ్ పరిపాలన ట్రిబ్యునల్ ఏర్పాటు వంటి అంశాలున్నాయి.

మాదిరి ప్రశ్నలు

1. ఏ ప్రాంతంలో 9500 టన్నుల యురేనియం ఆక్సైడ్ నిల్వలున్నట్లు ఇటీవల అటామిక్ మినరల్స్ డైరక్టరేట్ ప్రకటించింది?

ఎ) మేఘాలయ బి) దిగ్‌బాయ్ సి) జైపూర్ డి) కడప

2. 2009 నాటికి స్వదేశీ క్షేత్రాల నుంచి భారత్‌కు లభిస్తున్న గ్యాస్ ఉత్పత్తి(రోజుకు మిలియన్ క్యూబిక్ మీటర్లలో)?

ఎ) 89 బి) 150 సి) 75 డి) 60

3. 2002లో కృష్ణా గోదావరి బేసిన్‌లో అతి పెద్ద చమురు నిక్షేపాలు కనుగొన్న సంస్థ?

ఎ) ఓఎన్‌జీసీ బి) రిలయన్స్ ఇండస్ట్రీస్ సి) కెయిర్న్ డి) ఏదీ కాదు

4. దేశంలో 6196 కిలో మీటర్ల పైప్‌లైన్ ద్వారా నేచురల గ్యాస్ ట్రాన్స్‌మిషన్ చేస్తున్న సంస్థ?

ఎ) గెయిల్ ఇండియా లిమిటెడ్ బి) ఓఎన్‌జీసి సి) ఎ,బి డి) ఏదీ కాదు

5. భారతదేశంలో ప్రధాన గ్యాస్ ఉత్పత్తి సంస్థలు?

ఎ) ఓఎన్‌జీసీ బి) రిలయన్స్ ఇండస్ట్రీస్ సి) కెయిర్న్ ఎనర్జీ డి) పైవన్నీ

జవాబులు:

1) ఎ 2) ఎ 3) బి 4) ఎ 5) డి